క్లుప్తంగా

ముగిసిన ఖేల్‌కూద్ పోటీలు

భైంసాటౌన్: పట్టణంలోని సుభద్రవాటిక శ్రీసరస్వతి శిశుమందిర్‌లో రెండురోజులుగా నిర్వహించిన విభాగ్‌స్థాయి ఖేల్‌కూద్ పోటీలు ఆదివారం ముగిశాయి. 23 పాఠశాలల నుంచి 500 మంది విద్యార్థుల వరకు పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ సుదర్శన్ పటేల్, విభాగ్ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, జిల్లా సహ సంఘ్ చాలక్ సాదుల కృష్ణదాస్ తదితరులున్నారు.

ఆలయ వార్షికోత్సవం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో ఆదివారం శ్రీ వీర హనుమాన్ ఆలయ మొదటి వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి అభిషేకం, అలంకరణ, అర్చన, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. భక్తులు పాల్గొన్నారు.

11 నుంచి వాలీబాల్ పోటీలు

తానూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఎల్వి గ్రామంలో క్రీడాకారులకు ఈనెల 11 నుంచి వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 8వ తేదీ వరకు ప్రవేశరుసుం రూ.599 చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి కల్గిన క్రీడాకారులు 70323 41399, 78933 60312 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు



డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష చేస్తున్న ఎస్సై అశోక్

లోకేశ్వరం: మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అశోక్ అన్నారు. ఆదివారం మండలంలోని మన్మద్ ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. మితిమీరిన వేగంతో నడిపితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రోడ్లపై పంట ఆరబోయవద్దని సూచించారు. ఆయన వెంట పోలీసులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే

తానూరు: ప్రజాపాలన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం స్వీకరించిన దరఖాస్తులను మండలంలోని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారు. దరఖాస్తుల వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్నారు. మండలంలో 99 శాతం సర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు. రెండు రోజుల్లో వందశాతం సర్వే పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. జౌలా(బి) లో పంచాయతీ కార్యదర్శి మతిన్ సర్వే చేశారు.

ఘనంగా బోనాల పండుగ



బోనాలతో భక్తులు

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్ గ్రామంలో శ్రీసిరిచెల్మ మల్లికార్జున స్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. అగ్నిగుండ ప్రవేశం, మల్లన్న, కేతమ్మ, మేడలమ్మల కళ్యాణోత్సవం అర్చకులు బావు రవి చేతుల మీదుగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఆర్టీఏ సభ్యుడికి సన్మానం



మల్లేశ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

కడెం: జిల్లా ఆర్టీఏ సభ్యుడిగా నియమితులైన మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామానికి చెందిన తుమ్మల మల్లేశ్‌ను ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఇందులో నాయకులు సతీశ్ రెడ్డి, భూషణ్, శంకర్, వెంకటేశ్, గంగన్న, సలీం, సత్యంచారి, శ్రీనివాస్, యాదగిరి తదితరులున్నారు. అంతకుముందు మల్లేశ్ నిర్మల్‌లో జిల్లా రవాణాశాఖ అధికారి మహేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఎస్సైకి సన్మానం

ముధోల్: మండల ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సంజీవ్‌ను ఆదివారం ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో శశికుమార్, పవన్, విష్ణు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

'సులభ్'ను గాలికొదిలేశారు..

అధ్వానంగా మరుగుదొడ్డి



ఆర్డీవో కార్యాలయ ఆవరణలో పనిచేయని ప్రజా మరుగుదొడ్లు, ఆ భవనంలో నుంచే రాకపోకలు సాగిస్తున్న పలువురు



ఆర్డీవో కార్యాలయానికి వెళ్తున్న సమ్మె ఉద్యోగులు



పాతభవనం ఆనుకొని ఉన్న సౌకర్యాల్లేని సులభ్ కాంప్లెక్స్



జిల్లాకేంద్రంలోని పలు పబ్లిక్ టాయిలెట్స్(సులభ్ కాంప్లెక్స్) నిర్వహణను గాలికొదిలేశారు. ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సులభ్ కాంప్లెక్స్‌లో నీటి సౌకర్యం కరువైంది..పైపులు దెబ్బతిన్నాయి. అర్బన్ తహసీల్దార్ కార్యాలయ పాతభవనం ఆనుకొని ఉన్న మరో సులభ్ కాంప్లెక్స్‌కు ఎప్పుడు వెళ్లినా తాళమే దర్శనమిస్తోంది. నిత్యం వివిధ పనుల నిమిత్తం నిర్మల్‌అర్బన్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో, మున్సిపల్ కార్యాలయాలకు ప్రజలు వచ్చి వెళ్తుంటారు. వీరంతా ఒంటికి, రెంటికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు ఆర్డీవో కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్నారు. ఇందులో ఉన్న మహిళలు మున్సిపల్, ఆర్డీవో కార్యాలయాలకు వెళ్లి అక్కడున్న సిబ్బంది మరుగుదొడ్లను ఉపయోగిస్తూ కనీస అవసరాలు తీర్చుకుంటున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

కుభీర్‌లో ఆరుతడి సాగు

- మండలంలో కానరాని బోర్లు
- ఆరుతడి పంటలు పండిస్తున్న రైతులు
- సస్యరక్షణ చర్యలు పాటించాలంటున్న వ్యవసాయాధికారులు



రాజురాలో సాగవుతున్న గోధుమ



పార్డి(కె)లో సాగవుతున్న శనగ పంట

కుభీర్: మండలంలో సాగు చేసిన యాసంగి పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. కుభీర్ మండలంలో 50వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. 10వేల ఎకరాల్లో మొక్కజొన్న, ఐదు వేల ఎకరాల్లో శనగ, 3వేల ఎకరాల్లో జొన్న, 300 ఎకరాల్లో గోధుమ పంట, 50 ఎకరాల్లో నువ్వు పంట సాగు వేశారు.

వర్షాలు, తెగుళ్ల కారణంగా పత్తి, సోయా పంటలు మండలంలోని రైతులను నట్టేట ముంచాయి. ఆశించిన దిగుబడులు రాకపోవడంతో పెట్టుబడులూ నష్టపోయారు. మండలంలో బోరుబావులు తక్కువ ఉన్నాయి. నీటి తడులు తక్కువ అవసరమయ్యే ఆరుతడి పంటలను రైతులు ఎక్కువ సాగు చేస్తున్నారు.

మొక్కజొన్న వైపు చూపు..

మిగతా పంటలతో పోలిస్తే..మొక్కజొన్న పంట సాగుకు తక్కువ పెట్టుబడులు అవసరమవుతాయి. ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చి ఆదాయం కూడా బాగానే ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపడుతుండటంతో సకాలంలో పంట చేతికి వస్తుంది. మూడున్నర నెలల్లో శనగ పంట చేతికి అందుతుందని కర్షకులు అంటున్నారు. జొన్నకు క్రిమిసంహారక మందుల పిచికారీ అవసరం లేదు.

మద్దతు ధరలు..

ప్రభుత్వం ఆరుతడి పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికీ ఆరుతడి పంటల సాగు పెంచేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారులకు సూచించారు. మొక్కజొన్నకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,225, జొన్నలకు క్వింటాల్‌కు రూ.3,421, శనగకు రూ.5,440, నువ్వులు రూ.9,267, కందులు రూ.7,550 ధర ఉంది.

సస్యరక్షణ చర్యలు పాటించాలి..

రైతులు ఏయే పంటలు సాగు చేస్తున్నా.. ఇష్టానుసారం క్రిమిసంహారక మందులను పిచికారీ చేయవద్దు. సంబంధిత ఏఈవోలను సంప్రదించాల్సిన పంటల సస్యరక్షణ చర్యలు తెలుసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

నాలుగెకరాల్లో పండిస్తున్నా



నాలుగెకరాల్లో మొక్కజొన్న పంట సాగు చే స్తున్నా. ప్రభుత్వ మద్దతు ధర కంటే అధికంగా ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నా రు. గతేడాది యాసంగిలో 140 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

– చికిలి రాజన్న, కుభీర్

శనగ వేశా..



రెండు ఎకరాల్లో శనగ పండిస్తున్నా. రెండు తడులు అందిస్తే పంట చేతికివస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ.5వేలు ఉంది. గతంలో దిగుబడి బానే వచ్చింది.

– పిట్ల సాయినాథ్, జామ్‌గాం

'న్యాయం జరిగే వరకు సమ్మె చేస్తాం'



సమ్మె చేస్తున్న ఉద్యోగులు

నిర్మల్‌రూరల్: మంత్రివర్గ కేబినెట్‌లో తమ సమస్యలను చర్చించకపోవడం నిరాశపర్చిందని.. న్యాయం జరిగే వరకు సమ్మె కొనసాగిస్తామని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ధూంధాం కళాజాత ఆటపాటలతో నిరసనను వ్యక్తం చేశారు. తాము ఏయే రాజకీయ పార్టీలకు అనుకూలం కాదని.. ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి వెంటనే తమను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. 27 రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడం తగదన్నారు. చాలీచాలని జీతాలతో 20 ఏళ్లుగా పనిచేస్తున్నామని.. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఇందులో సంఘం నాయకులు రాము, విఠల్, హర్షద్, స్పందన, ఫిరోజ్, అనసూయ, సల్మాన్, నవిత, సాయినాథ్, రమణ, రమేశ్, వివేక్, రజిత, సునీత, అపర్ణ, గీతారాణి, పుష్పలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న హమాలీలు

భైంసాటౌన్: తమ సమస్యలు పరిష్కరించాలంటూ సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె ఐదోరోజుకు చేరింది. ఆదివారం మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో జరిగిన హమాలీ రేట్ల ఒప్పందం జీవోను వెంటనే అమలు చేయాలని కోరారు. సమ్మెలో యూనియన్ నాయకుడు ముత్తన్న, హమాలీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆలయ కమిటీ



ఎమ్మెల్యే బొజ్జుతో సభ్యులు

కడెం: మండలంలోని అక్కకొండ లక్ష్మీనరసింహాస్వామి ఆలయ నూతన కమిటీ ఆదివారం ఉట్నూర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కొప్పుల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు అంజనేయులు, ప్రధాన కార్యదర్శి లక్ష్మీరాజు, కోశాధికారి లక్ష్మణ్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. జగ్గరావు, కోల శ్రీనివాస్, సుధాకర్ తదితరులున్నారు.

'విఠల్‌రెడ్డి హయాంలోనే అభివృద్ధి'

ముధోల్: మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి హయాంలోనే ముధోల్ నియోజకవర్గ కేంద్రం అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ముధోల్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్ ఇటీవల రోడ్డు పనుల శంకుస్థాపన సమావేశంలో మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని పేర్కొనడం విడ్డూరమన్నారు. ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డి ఉన్నప్పుడు ముధోల్‌లో అని వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, పశుపతినాథ్ ఆలయం, ముక్తాదేవి ఆలయం, మార్కండేయ ఆలయం, 30 పడకల ఆసుపత్రి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, కళాశాల నిర్మాణం, మార్కెట్ కమిటీ గోదాం నిర్మాణం, ముధోల్–తానూర్ డబుల్ రోడ్డు, ఎలవత్ వరకు బీటీ రోడ్, చౌరస్తా నుంచి ఆసుపత్రికి బైపాస్ రోడ్డు, ఎంజేపీబీసీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల మంజూరు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరుతోపాటు సామాజిక వర్గాల కమ్యూనిటీ హాళ్లకు నిధులు, పంట చేలకు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి నిధులు, జర్నలిస్టులకు ప్లాట్లు తదితర పనులు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

మస్కాపూర్‌లో సినిమా షూటింగ్



షూటింగ్ నిర్వహిస్తున్న యూనిట్ సభ్యులు

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ గ్రామంలో ఆదివారం 'కాగితాల పడవలు' సినిమా షూటింగ్ నిర్వహించారు. ఈ చిత్రానికి డైరెక్టర్‌గా విభూతి, నిర్మాతగా అంజనప్ప వ్యవహరిస్తున్నారు. హీరోగా విష్ణువర్ధన్, హీరోయిన్‌గా కృష్ణప్రియ నటిస్తున్నారు. మస్కాపూర్‌లో బెజ్జంకి సుకుమార్ రావ పురాతన భవనానికి విద్యుత్ కాంతులు ఏర్పాటు చేశారు. షూటింగ్ తిలకించేందుకు ప్రజలు తరలివచ్చారు.

ఓంకారేశ్వర యువజన సంఘం ఎన్నిక

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం శ్రీ ఓంకారేశ్వర యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో సంఘం అధ్యక్షుడిగా కూన సందీప్, ఉపాధ్యక్షుడిగా అనుముల అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా చుక్క సాయికృష్ణ, కోశాధికారిగా సల్ల రాము, సంయుక్త కార్యదర్శిగా ప్రశాంత్, సభ్యులుగా గొజ్జ శ్రీధర్, నగేశ్, సందీప్, సురేశ్, మహేశ్ ఎన్నికయ్యారు.

ఈరోజు

విద్యుత్ సరఫరాలో అంతరాయం

మామడ: సబ్‌స్టేషన్లలో మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని పొన్కల్, దిమ్మదుర్తితో పాటు లక్ష్మణచాంద మండలం చింతల్‌చాంద గ్రామాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ బాలయ్య తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రూరల్ సీఐ రామకృష్ణ

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని దేవరకోట ఆలయ ప్రాంగణంలో ఆదివారం జిల్లా కలం స్నేహం వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను నిర్మల్‌రూరల్ సీఐ రామకృష్ణ ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో కవులు, కళాకారుల కీలకమని కొనియాడారు. ఐక్యమత్యంతో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, నేరెళ్ల హనుమంత్, జిల్లా కలం స్నేహం అధ్యక్షురాలు దేవిప్రియ, దశరథ్, పోతన్న, శ్యామల, రాణి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘ కార్యాలయంలో..

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని బుధవార్‌పేట్ మున్నూరుకాపు సంఘ కార్యాలయంలో ఆదివారం నూతన క్యాలెండర్‌ను సంఘ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మరుగొండ నరేందర్, ప్రధాన కార్యదర్శి కొట్టే శేఖర్, కోశాధికారి ఆయటి రమేశ్, అనుముల మోహన్, మగ్గిడి వెంకటి, కుమ్మరి వెంకటి, పోలీస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


ఆలయ కమిటీ సమావేశం

కుంటాల: మండలకేంద్రంలోని శ్రీ గజ్జలమ్మ ఆలయంలో సోమవారం ఉదయం 9 గంటలకు ఆలయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరిలో గజ్జలమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశామని.. గ్రామస్తులు హాజరుకావాలని కోరారు.

గాలికుంటు నివారణ టీకాలు

ఖానాపూర్: పట్టణ పరిధిలోని పశువులకు ఈనెల 6వ తేదీ నుంచి గాలికుంటు నివారణ టీకాల అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఖానాపూర్ పశువైద్యాధికారి రామచంద్రుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఎద్దులు, గేదెలు, ఆవులకు టీకాలు అందిస్తామని.. పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు టెంబుర్నిలో ఉర్సు



దర్గా

నర్సాపూర్(జి): మండలంలోని టెంబుర్ని గ్రామ శివారులోని దర్గాలో ఈనెల 6న సోమవారం సాయంత్రం ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దర్గా బాధ్యులు సయ్యద్ మోయిన్, సయ్యద్ ఇబ్రహీం, సయ్యద్ ఖమర్, సయ్యద్ అమీన్ ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5:30 గంటలకు హజరత్ వారి గంధం ఊరేగింపు.. టెంబుర్ని గ్రామం నుంచి భక్తి గీతాలాపనల నడుమ శివారులో ఉన్న హజరత్ స్మృతి సమాధి దర్గా సముదాయానికి చేరుకుంటుందన్నారు. అనంతరం మతపెద్దలు.. దర్గా బాధ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి హజరత్ స్మృతి సమాధిపై పూలదుస్తుల చాదర్లను వేసి భక్తి గీతాలాపనలు ఉంటాయన్నారు అనంతరం అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా నిర్వహించే ఉర్సు ఉత్సవాలకు అన్నివర్గాల ప్రజలు వచ్చి ప్రార్థనలు చేయాలని కోరారు.

ఏఎస్పీని కలిసిన నాయకులు



మొక్క అందిస్తున్న నాయకులు

నిర్మల్‌టౌన్: ఇటీవల నూతన నిర్మల్ సబ్‌డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ మీనాను ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పూల మొక్క అందించి శాలువాతో సత్కరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్, నాయకులు అబ్దుల్ సాదిక్, ఇలియాస్, జహీర్ హైమద్, ఇమ్రాన్ సోఫీ, కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వీసు రోడ్డు ఏర్పాటుకు వినతి



శ్రీహరిరావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న గ్రామస్తులు

సోన్: తమ గ్రామంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయాలని ఆదివారం నిర్మల్‌లో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు మండలంలోని కడ్తాల్ గ్రామస్తులు విన్నవించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 44వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కడ్తాల్ సమీపంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించారు. గ్రామానికి గతంలో ఉన్న సర్వీస్ రోడ్డును జాతీయ రహదారిలో కలపడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సర్వీస్ రోడ్డు విషయం సీఎం, రోడ్డు భవనాలశాఖ మంత్రి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు.

అంతకుముందు కాంగ్రెస్ పార్టీ సోన్ మండలాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్.. శ్రీహరిరావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలకేంద్రంలో ఈద్గాకు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో కడ్తాల్ గ్రామస్తులు రాము, భీమన్న, నారాయణ, శ్రీకాంత్, స్వామి, రమేశ్, రాజు, కాంగ్రెస్ నాయకులు మొయినుద్దీన్, లింగన్న ప్రసాద్, అహ్మద్, ఎండీ అజార్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

భైంసాటౌన్: పట్టణ బంగారు, వెండి వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఘనంగా సన్మానించారు. కోర్వగల్లీలోని మున్నూరుకాపు సంఘ భవనంలో మున్నూరు కాపు మిత్రమండలి ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌ను శాలువా, పూలమాలతో సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు కాపు మిత్రమండలి అధ్యక్షుడు గాలి రవి, ప్రధాన కార్యదర్శి గజ్జారాం, కోశాధికారి వినోద్, సలహా సభ్యుడు మహేశ్, విద్యాధర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఖానాపూర్: ఏఐసీసీ ఎస్సీ విభాగం జాతీయ అధ్యక్షుడు కొప్పుల రాజును నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. నాగార్జునసాగర్‌లో ఎస్టీ విభాగం శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఆయనను ఆదివారం నాయకులు సన్మానించారు. ఆ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవింద్‌నాయక్, ఆనంద్‌రావు, రాజేశ్వర్, వసంత్‌రావు తదితరులు ఉన్నారు.